
కథ

# ప్రేమ-భ్రాంతి

**- అంకపల్లి సంపత్ కుమార్**



'ప్రేమ' ఓ అందమైన అనుభవం లాగానే మిగిలిపోవాలి... కానీ, ప్రాణాలు తీయకూడదు...' అన్నాను సునీల్‌ను చూస్తూ...

అతను ఏమి మాట్లాడలేదు... ముఖం పాలిపోయి ఉంది. బ్రతుకుతో పోరాడి, అలసిపో యినట్టుగా ఉంది. అతనికి యింకా 'సెలైన్' ఎక్కిస్తు న్నారు. హాస్పిటల్ వాసన అదో మాదిరిగా ఉంది. 'సునీల్ అటెం ప్టెడ్ సూసైడ్... నువ్వు వెంటనే రావాలి...' అని మిత్రుడొకరు ఆఫీసుకు ఫోన్ చేసి, హాస్పిటల్ పేరు,అదిఉండే గుర్తులు చెప్పాడు... వెంటనే బయలుదేరాను గాబ రాగా. 'జస్ట్.. హియీజ్ అవుటాఫ్ డేంజర్.... స్టమక్ క్లీన్ చేశాము...' అని చెప్పింది సిస్టర్. ఆ సాయంత్రానికి గాని సునీల్ కొద్దిగా కోలుకోలేదు. నాకు రోజంతా హాస్పిటల్‌లోనే సరిపోయింది. నాకున్న మంచి మిత్రులలో సునీల్ ఒకడు. అంతా బేచిలర్స్సమే అవ్వడంతో బోజనానికి... దగ్గరలోని 'మెస్'లో కలిశాం. పరి చయాలు ఎంతో తొందరలోనే స్నేహంగా మారిపోయాయి. ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ పెద్దగా తెలియకపో యినా, ఎప్పుడూ ఏదో ఒకటాపిక్ మీద మాట్లాడుకునేవారం. మా మాటల్లో కేవలం సరదాగా సినిమాలు... అమ్మాయిల విష యాలే ఎక్కువ!

'సునీల్ యీజ్ ఇన్ లవ్ విత్ సమ్‌బడీ...' అనే విషయం తెలుసుకోవడానికి కష్టపడన క్కర్లేదు. ఆ అమ్మాయి డైరెక్ట్‌గా తెలియదు కాని, ఆమె లీనా అనీ, ఆమె యిష్టాయిష్టాలు, మాటలు... ధరించే డ్రెస్‌లు.. అన్నీ మాకు తెలుసు. ప్రతిరోజు ఏదో సందర్భంలో ఆమె యిలా ఉంది... ఈ రోజు ఎంతో అందంగా తయారయింది... యిలా అంది... అర్థం ఏమిటి..? అని ఏదో ఒకటి మాట్లాడుకోవడం అలవాటయ్యింది.

ఇతను చాలా సిన్సియర్‌గా ఇన్‌వాల్వ్ అయ్యాడని తెలుసు. ఇక మా వాడి రిమోట్ కంట్రోల్ ఆమె చేతిలో ఉన్నట్టు, ఆమె అత నితో ఆనందంగా మాట్లాడితే, అతనూ హాపీగా ఉండేవాడు. ఏమాత్రం ఆమె విసుక్కున్నా, మా వాడిని లెక్క చేయకున్నా... అంతే... అతని మూడ్ కూడా మారిపోయేది. ఆమె మాటల్ని ఎన్నోమార్లు రీప్లే... చేసి... అందులో ఏమైనా నానా అర్థాలున్నాయా... అని మమ్మల్ని కూడా శోధించేలా చేసే వాడు. మాతోబాటు మరికొందరు కూడా సునీల్ ప్రేమలో యిన్‌వాల్వ్ అయిపో యారు.

నాకెందుకో సునీల్ లవ్ ఎఫైర్... ఏదో వన్ సైడెడ్ లాగా... అనిపించింది. అదే విషయం. మిగతా ఫ్రెండ్స్‌తో అంటే, వాళ్ళు నా మీద ఎగబ డ్డారు. 'అతనితో అనేవు.. చాలా బాధపడ తాడు. మీరంటే ఎంతో గౌరవం...' అన్నారు. నాకు తెలుసు...అతని ప్రేమలో ఏవో అపస్వ రాలు...అతను చెప్పే విషయాలలో స్పష్టత లేదు. ఒకసారి యిలా జరిగింది అంటాడు... మరో సారి మరోవి ధంగా... వెంట వెంటనే పరస్పర విరుద్ధమైన విషయాలు చెప్తాడు. 'మీరు మా కన్నా కొంచెం పెద్ద కదా.. ఈ విషయం మరికొం చెం క్లియర్ చేయరా...?' అని... ఏదో ఓ సంఘటనతో నన్ను విసిగించేవాడు. అటూ, యిటూ చేసి, అతనికి అనుకూలమైన సమా ధానం రాబట్టుకుని ఎంతో సంతోషించేవాడు. ఒకోరోజు...ఎంతో ఆనందంగా ఉండి, మా అందరికీ స్వీట్లు, కూల్‌డ్రింక్స్... ఐస్‌క్రీమ్స్ తెప్పించేవాడు. ఎందుకో... నాకు అతని 'లవ్' అంటే ఏదో అనుమానం!

'నా లవర్‌ను చూడండి...' అని ఓ రోజు కలర్‌ఫోటో ఒకటి చూపించాడు. అయినా నా అనుమానం తీరలేదు. నా అభిప్రాయం తప్పు అన్నారు మిగతా వాళ్ళు. అయినా... నేను మాత్రంపెద్దగా అతని ఎఫైర్‌ను నమ్మ లేదు. సరదాగా అతనితో మాట్లాడినా, నా అనుమానాలు నావి.


'వినయ్‌జీ...ఈ రోజు ఎంత అందంగా తయారయి వచ్చిందనుకు న్నారూ...కళ్ళు చెదిరిపోయేలా...ఎగ్జాట్లీ మీరు చెప్పిన బ్లూడ్రస్...ఆమెకు ఎంతో బ్యూటీ నిచ్చింది. చుడీదార్‌లో మరీ చిన్నపి ల్లలాగా...' అని ఏదోఊహించుకున్నట్టు తనలో తనే ఆనందించేవాడు. మనం యిక అడగాలి...'ఎలాఉంది...? ఏమి మాట్లాడుకు న్నారు..? నువ్వేమన్నావు...??'అని. అతని ఎక్స్‌పెక్టేషన్‌కు తగిన క్వశ్చన్స్ మనం వేయాలి. లేదంటే, అతనే హింట్ యిచ్చి, ప్రశ్నలు వేయించుకునేవాడు. అతని ఇమేజ నరీ.. లోకంలోనే ఉండిపోనివ్వాలనీ.. నేను నిర్ధారించుకున్నాను. అదే... ఇంత దారుణం

చేస్తుందనుకోలేదు.

'ఏ వ్యక్తిని కదిలించినా, వారి జీవితంలో ఏదో ఒక ప్రేమ అనుభవం ఉండి తీరుతుంది. కనీసం ప్రేమ తాలూకు మధురమైన జ్ఞాపకం అయినా ఉంటుంది...' అన్నాను బెడ్ పై నిస్సత్తువగా ఉన్న అతన్నే చూస్తూ.

అప్పుడు ఓ బలహీనమైన సర్కాస్టిక్ స్మైల్ అతని పెదవులపై....

'మీరు... మీరు.. ఎవరినైనా ప్రేమిస్తే.... తెలిసేది సార్.. నా బాధ...' అన్నాడు బలహీనమైన స్వరంతో. బలహీనంగా దిండు క్రింద చేతులలో తడుముతుంటే.. అర్థం అయ్యింది. పిల్లో క్రిందవెతికి పర్స్ తీసి యిచ్చాను. అందులోని... లీనా ఫోటోను చూస్తూ ఉండిపోయాడు. 'అలాగా... అయితే నే చెప్తాను... విను...' అన్నాను నా హృదయాంతరాలలో నుండి 'ఓపెన్' అయ్యాను.



'గుడివాడలో నేను చదువుకునే రోజులు... కాలేజికి వెళ్ళడానికి నెహ్రూసెంటర్‌లో బస్ ఎక్కేవాడిని! ఓ రోజు చూశాను..ఓ మెరుపు తీగను. ఆమె.. పూజ! తర్వాత తెలుసుకున్నానులే ఆమె పేరు. ఆమె నడకలో ఏదో ఓ ప్రత్యేకత నన్ను మరీ ఆకర్షించింది. బహుశా ఆమె ఫిజిక్‌ను బట్టీ... సామాన్యమైన నడక అయినా.. మరీ అందంగా ఉండేది...' ఎంతో ఆసక్తిగా వినసాగాడు సునీల్. అతని యింట్రస్ట్ మరీ ప్రోత్సాహాన్నిచ్చింది.

ఆమెనే వెంబడిస్తూ.. రోడ్లు దాటుతూ వెళ్ళేవాడిని చాలా దూరం. పూజ... ఎ.ఎన్.ఆర్. కాలేజీలో చదువుతుందనుకుంటా. ఒక ఏరియా వరకూ అలా ఆమెను వెంబడిస్తూ వెళ్ళేవాడిని. ఆ తర్వాత.. వెనక్కి తిరిగివచ్చేవాడిని. బహుశా...ప్రతి రోజూ నా డైలీ రొటీన్...అది.

'ఎంత గొప్ప లవ్‌సార్...' అన్నాడు సునీల్ హేళనగా. 'సరే... ఆ తర్వాత ఏం జరిగింది మాస్టారూ...?' అన్నాడు కొంచెం లేచి, బెడ్‌పైన ఆనుకుంటూ.

ఆమెను ప్రేమించానో...అభిమానించానో తెలియదు. కాని.. ఒక్క విషయం మాత్రం చెప్పగలను. ఆమె అంటే, నాకు చాలా యిష్టం! ఏరోజైనా... ఆమె అగుపడకపోతే, ఎంతో దిగులు వేసేది. పిచ్చిగా.. అదే రోడ్లపై నాలుగైదుసార్లు తిరిగేవాడిని! అక్కడే ఏదో హోటల్‌లో కూర్చుని.. ఎంతో ఆశగా ఎదురు చూడడం.. ఆమె అగుపడకపోతే. ఎంతో నిరాశగా ఉండేది. ఆమెకు ఒక్క విషయం మాత్రం తెలుసు... ఆమెను నేను ఫాలో అవుతున్నానని తెలుసు.. అందుకే... ఓరగా నన్ను గమనించేది... ఆమె పెదవులపై విరిసే.. ఆ చిన్ని స్మైల్... నన్ను ఎంతో మురిపించేది.. ఆగిపోయాను, సునీల్ ఎక్స్‌ప్రెషన్స్ గమనిస్తూ.

'ఆ తర్వాత ఏమైందీ...?' అన్నాడు ఎంతో ఉత్సాహంగా.

'ఓరోజు.. వర్షం పడుతుంది. ఆమెను చూడాలనిపించి, హోటల్‌లో కూర్చుని ఎదురుచూడసాగాను. ఆమె మామూలుగానే... వర్షంలో గొడుగేసుకుని వెళ్ళిపోతున్నది. ఆమెను వెంబడిస్తూ... తడుస్తూ వెళ్ళాను. వర్షం ఎక్కువైంది అటుగా వెళుతున్న ఆటోను ఆపి, ఆమె ఎక్కేసింది. కావాలని జారవిడిచిందో లేక అదే పడిపోయిందో తెలియదు.. ఆమె చెతిలోని నోట్‌బుక్ పడిపోయింది. అందుకుని... గుండెలకు హత్తుకున్నాను. ఎంతో ఎక్సైయిట్‌మెంట్‌తో హోటల్‌లో కూర్చుని, పేజీలు తిరగేశాను. అందంగా వ్రాసి ఉంది. 'పూజ, బి.ఎస్.సి.' అని. అందులో ఏమీ రాసిలేదు. అయినా పేజీలన్నీ తిరిగేశాను ఎంతోఓపికగా. ఏదో ఆశ.. తెలియని ఉద్వేగం...' ఆగిపోయాను కళ్ళుమూసుకుని!

'ఏమైనా రాసుందా..?' అడిగాడు సునీల్.

'ఉంది.. లోపల పేజీలో.. ఓ చోట.. పెన్సిల్‌తో.. యిష్టం ఉంటే.. ధైర్యం చేయాలనీ..!' ఆ విధంగా ఓ మధురమైన జ్ఞాపకం... మిగిలిపోయింది. ఆ తర్వాత నేను ఆమెను చూడలేకపోయాను. ఎంతో ఆశగా అక్కడే తిరిగేవాణ్ణి. ఆమె అగుపడుతుందేమోనని!

ఏడ్పు వినిపిస్తే...చూశాను వింతగా. సునీల్ తన చేతులతో ముఖం కప్పుకుని ఏడుస్తున్నాడు. నాకు తెలుసు... అతను ఎందుకు ఏడుస్తున్నాడో... అయినా అతనే తన నోటితో ఒప్పుకోవాలని...ఏమీ అనలేదు.

'సార్... మీకు ఓ విషయం చెప్పాలి. మీరందరూ అనుకున్నట్టు... ఆమె నన్ను ప్రేమించనే లేదు. అందరూ ప్రేమిస్తున్నారని, నేనూ ప్రేమించాను. ఏదో ఊహించి, కేవలం మానసిక ఆనందాన్ని అనుభవించేవాణ్ణి. ఐ నీడ్ టు బి లవ్డ్.. అందుకే.'

నాకు తెలుసునన్నట్టుగా నవ్వాను. 'ఆ ఫోటో కూడా...' అని ఏదో చెప్పబోయాడు. 'అది మీ స్టాఫ్ ఫోటోలోంచి... ఆమెను మాత్రమే కత్తిరించి, ఎంతో అందంగా రీప్రింట్ చేయించడమేనా...?' అన్నాను.

'మీకు... తెలుసా...? మరి... అన్ని రోజులు.. ఎలా విన్నారు నా కథలన్నీ...?' అన్నాడు ఆశ్చర్యంగా.

'నాకు ఎప్పుడో అర్థం అయ్యిందికానీ, ఒక్కటి మాత్రం అర్థం కాలేదు. ఇదే.. సూసైడ్ అటెంప్ట్ చేయడం...?' అన్నాను.

'ఆమె... మరొకరితో లవ్‌లో పడటం... తట్టుకోలేకపోయాను...' అన్నాడు భోరున ఏడుస్తూ. 'కొంచెం.. కొంచెమే ఎండ్రిన్ త్రాగాను. మీరంతా నా మీద జాలిపడాలని...' అన్నాడు వెక్కి ఏడుస్తూ.

'రియల్లీ యూ ఆర్ ఏ ఫూల్... అదే ప్రాణం మీదకు వస్తే... ఏం చేసేవాడివి..? నా మాట విని, ఎవరైనా మంచి అమ్మాయిని చూసి, పెళ్ళిచేసుకో. ఆ తర్వాత ఆమెను ప్రేమించు' అన్నాను.

'థాంక్స్ సార్... అలాగే... కానీ, నాదో డౌటు... యింతకు... పూజను మీరు మళ్ళీ చూశారా...?' అన్నాడు.

గట్టిగా... నవ్వాను. 'అంత త్వరగా పూజను వదులుకోలేకపోయాను. స్టడీస్ అయిపోయింతర్వాత... పెళ్ళిచేసుకుందామని... ఆగాను...చివరకు ఆమెను పట్టుకున్నాను. వి ఆర్ గోయింగ్ టూ.. బి.. మేరీడ్...సూన్' అన్నాను సంతోషంగా.

'కంగ్రాట్స్..' అంటూ నా చేతులను పట్టుకున్నాడు... రిలీఫ్‌గా!!

'ప్రేమించడం తప్పుకాదు. కాని. అది వన్‌సైడెడ్‌గా ఉండరాదు. ఒక వేళ నీ ప్రేమ స్వచ్ఛమైనదయితే, యూ ట్రై... అంతే కాని... క్షణికావేశాలకు పోయి మృత్యువు కొనితెచ్చుకోకూడదు. నా ఉద్దేశంలో.. ప్రేమ అనేది జీవితంలో ఓ భాగం మాత్రమే. ఒక దగ్గర నీవు పొందలేకపోతే... నిన్ను ప్రేమించేవారూ ఉంటారు. అదృష్టం బాగుండి... బ్రతకగలిగావ్. చచ్చి ఏమి సాధిస్తావ్..? యింకా కృషి చేయి. ఏదో ఒకటి సాధించు.. అప్పుడు ప్రేమ నిన్ను వెతుక్కుంటూనే వస్తుంది. ప్రేమ భ్రాంతి నుండి బయటపడి రియాలిటీలో జీవించు... నేటి యువతకు కావాల్సింది ఓ డైరెక్షన్. జీవితం పట్ల అవగాహన... ఓటమికి భయపడరాదు... ధైర్యంతో ఎదుర్కోవాలి..' అన్నాను, అతన్ని హెచ్చరిస్తూ...

'థాంక్స్ సార్.. నాకు కనువిప్పు కలిగింది...' అన్నాడు హుషారుగా.

●

## పుస్తక ప్రచురణకు తెలుగు వర్శిటీ సాయం

ఈ ఆరిక సంవత్సరం (2000–2001) లో తెలుగు భాషా సాహిత్య, సంస్కృతులకు ఎంబంధించిన పుస్తకాలను ప్రచురించదలచిన రచయితలకు తెలుగువిశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం అందించనున్నది. ఇందుకు గాను రచయితలు నిర్ణీత దరఖాస్తుఫారాన్ని పూర్తి చేసి గ్రంథం లిఖిత ప్రతిని జతపరిచిమే 26 లోగా రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, లలిత కళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-4 అన్న చిరునామాకు పంపవలసిందిగా విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.